మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్
కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విద్యార్థులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం జిల్లాకు చెందిన రమ్యతేజ.. కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇటీవలే థియరీ పరీక్షలు రాశారు. ప్రస్తుతం ప్రాక్టికల్స్ జరుగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తన హాస్టల్ గదిలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన సహచర విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్‌కు సమాచారం అందించారు. హుటాహుటినా కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు వచ్చి కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ ఘటనపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పురుగుమందు తాగడానికి కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

ముందు మా పనులు!

- జలవనరులశాఖపై ప్రజాప్రతినిధుల ఒత్తిడి
- ఆ మేరకు చేయాలంటే రూ.26,977 కోట్లు కావాలని అంచనా
- పరిశీలనకు మంత్రుల కమిటీ ?



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
జలవనరులశాఖలో పనుల కోసం ఒత్తిడి పెరుగుతోంది. ముందు తమ నియోజకవర్గాల్లోని పనులనే పూర్తి చేయాలని అధికారపార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిల నుండి 1,785 పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ అధికారులకు లేఖలు అందినట్లు సమాచారం. వీటిని పూర్తి చేయడానికి రూ.26,977 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇటీవల ఈ ప్రతిపాదనలను జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శికి అందజేసినట్లు సమాచారం. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి కూడా వెళ్లడంతో పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు మంత్రుల కమిటీని వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. మంత్రులకు సహకరించేందుకు కార్యాదర్శులతో మరో కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఈ కమిటీలు తమ దృష్టికి వచ్చిన వినతుల్లో తక్షణం చేయాల్సిన పనులు ఏమిటన్న అంశాన్ని పరిశీలించనున్నాయి, జిల్లాలు, నియోజకవర్గాల ప్రాధాన్యతలో ఏ పనులు చేపట్టాలనేది కార్యదర్శుల కమిటీ సిఫార్సు చేస్తుందని చెబుతున్నారు.

ప్రతిపాదనలు ఇలా

ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనల్లో ఒంగోలు సిఇ పరిధిలో రెండు పనులకు రూ.40 కోట్లు అవసరం అవుతాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెకు(ఎన్ఎస్‌పి) కాలువల కింద 16 పనులకు రూ.94 కోట్లు, కర్నూలు సిఇ పరిధిలో 10 పనులకు రూ.4,997 కోట్లు ఖర్చువుతుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి అధికారులు సమర్పించారు. మైనర్ ఇరిగేషన్(ఎంఐ) పరిధిలో 131 పనులకు రూ.3,764 కోట్లు, కృష్ణా డెల్టా సిస్టమ్స్ పరిధిలో 664 పనులకు రూ.6,405 కోట్లు, గోదావరి డెల్టా సిస్టమ్స్ పరిధిలో 867 పనులకు రూ.4,297 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు ఇచ్చారు. నార్త్ కోస్ట్ పరిధిలో 16 పనులకు రూ.2.4 కోట్లు, కడప సిఇ పరిధిలో మూడు పనులకు రూ.41 కోట్లు, అనంతపురం పరిధిలో 20 పనులకు రూ.5,761 కోట్లు ఖర్చువుతుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించారు. ఇవి కాకుండా తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో 56 పనులకు రూ.1,571 కోట్లు మొత్తంగా రూ.26,977 కోట్లు అవసరం ఉంటుందన్నది అధికారులు అంచనా

తక్షణ అవసరాలే : ఆర్థికశాఖ

అయితే, ఆర్థికశాఖ మాత్రం తక్షణ అవసరాలకు మాత్రమే నిధులను సర్దుబాటు చేస్తామని చెప్పినట్లు సమాచారం. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కొత్త ప్రతిపాదనలు ఏవీ పంపొద్దని ఆర్థికశాఖ అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. జలవనరులశాఖపై ఇటీవల జరిగిన చర్చలో వినతులకే రూ.26 వేల కోట్లు కేటాయించడం అసాధ్యమని అన్నట్లు సమాచారం.



జానపద నృత్యం చేస్తున్న చిన్నారులు

చిన్నారుల కోలాహలం

- బాలోత్సవంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్
అనంత బాలోత్సవం-5 ఆద్యంతం కోలాహలంగా జరుగుతోంది. రెండవరోజు శనివారం లలిత కళాపరిషత్, గిల్డ్ఆఫ్ సర్వీస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రాంగణాల్లో రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. విద్యార్థులకు వార్త రచన, మ్యాప్, వక్తృత్వం, క్విజ్, సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం, దేశ భక్తి గీతాలాపన, లఘునాటికలు, క్లాసికల్ డ్యాన్స్, ఏకపాత్రాభినయం, పద్యాల ఆలాపన, షార్ట్ ఫిల్మ్ విశ్లేషణ వంటి పోటీలు నిర్వహించారు. అనంత బాలోత్సవ కమిటీ కోశాధికారి జిలాన్ అధ్యక్షతన నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కెనరా బ్యాంకు రీజినల్ ఎజిఎం లారెన్స్, అనంత బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీవుల్లా హాజరయ్యారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా లారెన్స్ మాట్లాడుతూ... చదువుతో పాటు ఆటపాటలు కూడా ముఖ్యమన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల సృజనాత్మకత పెరగడంతో పాటు స్నేహపూర్వక వాతావరణంలో మెలిగే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ విద్యా సంస్థల కార్యదర్శి నిర్మలమ్మ, ప్రభుత్వ ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ శకుంతల, మానవతా రక్తదాతల సంస్థ తరిమెల అమరనాథ్, బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
पंजाब एण्ड सिंध बैंक (भारत सरकार का उपक्रम) పంజాబ్ & సింధ్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
H.O.: లా & రికవరీ డిపార్ట్‌మెంట్, ప్లేట్ బి, బ్లాక్ 3, NBCC కాంప్లెక్స్, ఈస్ట్ కిద్‌వాయ్ నగర్, న్యూ ఢిల్లీ-110023. E-mail: ho.lr@psb.co.in

అడ్వకేట్స్/న్యాయ సంస్థల ఎంపానెల్‌మెంట్ కొరకు నోటీసు

పంజాబ్ & సింధ్ బ్యాంక్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా ప్రాంతంలో అడ్వకేట్స్/న్యాయ సంస్థల ఎంప్యానెల్‌మెంట్ కోసం దరఖాస్తును ఆహ్వానిస్తుంది. అన్ని వివరాలు మరియు అనుబంధాల కోసం, దయచేసి PSB అధికారిక వెబ్‌సైట్ https://punjabandsindbank.co.in/ లోని Miscellaneous Section కింద "ఎంపానెల్‌మెంట్ ఆఫ్ అడ్వకేట్స్/లా ఫర్మ్‌లు"ని సందర్శించండి. అడ్వకేట్స్/న్యాయ సంస్థలు తమ దరఖాస్తులను అనుబంధం-IIలో పేర్కొన్న విధంగా సంబంధిత ఎన్‌క్లోజర్‌లు, డాక్యుమెంట్స్ మొదలైన వాటితో పాటు అనుబంధం B, C & Dలో నిర్దిష్ట ఫార్మాట్‌లో 21.02.2025 నాటికి లేటెస్ట్‌ది జోనల్ ఆఫీస్, విజయవాడ, పంజాబ్ & సింధ్ బ్యాంక్, హెచ్.నెం. 54-14-4సి/1, నాలుగవ అంతస్తు, ఆర్.కె.గల్లేరియా, సర్వీస్ రోడ్డు, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, స్వీట్ మ్యాజిక్ ప్రక్కన, విజయవాడ, ఎపి-520008 నందు సమర్పించగలరు. ఎంప్యానెల్‌మెంట్ యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి/సవరించడానికి మరియు ఏ దశలోనూ నోటీసు లేకుండా ప్రకటనను ఉపసంహరించుకునే హక్కు బ్యాంక్‌కు ఉంది.
ప్రదేశము: న్యూ ఢిల్లీ, తేది: 15.02.2025 జనరల్ మేనేజర్ (లా & రికవరీ డిపార్ట్‌మెంట్)

పోలవరం నిర్వాసితులను తరలించండి

అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి జిల్లా)
పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత కుటుంబాలను నూతనంగా నిర్మించిన కాలనీలకు తరలించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేస్తామన్నారు.

రంపచోడవరం డివిజన్‌లో రెండు, చింతూరు డివిజన్‌లో నాలుగు ఆర్అండ్ఆర్ కాలనీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ముంపునకు గురైన గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ మంజూరుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజనేతరులకు గోకవరంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ గృహాలు ఏర్పాటు చేశామని, మిగిలిన అర్హులకు ఇంకా కొన్ని గృహాలు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. చింతూరు డివిజన్‌లో జులై, ఆగస్టు నెలల్లో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకొని ముందుగానే కొన్ని ఆర్అండ్ఆర్ కాలనీల పనులను పూర్తి చేసే విధంగా చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అర్హులందరికీ ప్యాకేజీ వచ్చేలా చూస్తామని చెప్పారు. వెలగపూడి కాలనీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏర్పాటు చేసిన సమావేశాలకు ప్రత్యేక ఉప కలెక్టర్లు గైర్హాజరు కావడాన్ని తప్పుబట్టారు. ఇక నుంచి అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుండి ప్రత్యేక కలెక్టర్ సరళ వందన, వర్చువల్‌గా పోలవరం ప్రాజెక్ట్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అధికారులు, భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్లు పాల్గొన్నారు.



మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న మెప్మా ఆర్‌పిలు

ఉద్యోగ భద్రత కల్పించాలని మెప్మా ఆర్‌పిల వినతి

- ఎవరినీ తొలగించబోమని మంత్రి లోకేష్ హామీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)
తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 2019లో తీసుకొచ్చిన మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఎపి మెప్మా ఆర్‌పి ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ మెప్మా ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన మాటకు టిడిపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించబోమని హామీ ఇచ్చారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ.. ఆర్‌పిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆర్‌పిల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే విధంగా అధికారుల నుంచి ప్రకటనలు రాకుండా చూడాలని, అధికార పార్టీ కార్పొరేటర్ల ద్వారా వస్తున్న ఒత్తిడిని ఆపాలని, ఆర్‌పిలను ప్రభుత్వ కార్యకలాపాల్లో మాత్రమే పాల్గొనేటట్లు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లీశ్వరి లత, ర్యూనీ, నాయకులు సత్య, లక్ష్మి, రత్నాలు, వరలక్ష్మి, వందన, సుధ, గాయత్రి, నూకరత్నం పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్‌కు గొప్ప మలుపు

- 17 ఏళ్ల తర్వాత తొలిసారి లాభాలు
- డిసెంబర్‌లో రూ.262 కోట్ల ఆర్జన

న్యూఢిల్లీ : ఇటీవల లక్షలాది వినియోగదారులను ఆకర్షిస్తూ.. ప్రయివేటు టెల్కోలకు ముచ్చెమటలు పట్టిస్తోన్న ప్రభుత్వ టెల్కో బిఎస్ఎన్ఎల్.. తాజాగా లాభాల్లోకి వచ్చి గొప్ప మలుపురాయిని సాధించింది. 17 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ సంస్థ లాభాలు ప్రకటించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.262 కోట్ల నికర లాభాలు సాధించడం.. సంస్థకు గొప్ప మలుపురాయి అని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ వ్యాపారాన్ని మరింత విస్తరించడంతోపాటు ఖాతాదారులను పెంచుకోవడం ద్వారా ఇది సాధ్యపడిందని మంత్రి పేర్కొన్నారు. గతేడాది జూన్ త్రైమాసికంలో 8.4 కోట్లుగా ఉన్న వినియోగదారులు.. డిసెంబర్ ముగింపు నాటికి 9 కోట్లకు చేరిందని తెలిపారు. గడిచిన త్రైమాసికంలో బిఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల ఆదాయంలో 15 శాతం వృద్ధి చోటు చేసుకోగా.. ఫైబర్ సేవల వ్యాపారం 18 శాతం పెరిగింది. అదే సమయంలో ఆర్థిక చెల్లింపులు, నిర్వహణ ఖర్చులు రూ.1,800 కోట్లకు తగ్గించుకోగలిగింది. ఈ పరిణామాలు సంస్థ నికర లాభాలకు మద్దతును అందించాయి.

4జి సర్వీసులను విస్తరించడానికి దేశవ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు 75 వేల టవర్లను ఇన్‌స్టాల్ చేశామని మంత్రి తెలిపారు. వీటిలో 60 వేల టవర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. 2025 జూన్ నాటికి లక్ష టవర్లు అందుబాటులోకి వచ్చే అవకాశముందన్నారు. బిఎస్ఎన్ఎల్ చివరిసారి 2007లో లాభాలు నమోదు చేసింది. ఆ తర్వాత ప్రయివేటు టెల్కోలకు కేంద్రం ద్వారాలు తెరవడంతో అవి తమ లాబీయింగ్‌తో బిఎస్ఎన్ఎల్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయి. రిలయన్స్ జియో మార్కెట్లోకి వచ్చిన తర్వాత బిఎస్ఎన్ఎల్ పరిస్థితి మరింత క్లిష్టతరంగా మారింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.1,800 కోట్ల నష్టాలను చవి చూసింది.గతేడాది సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే జులైలో ప్రయివేటు టెల్కోలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు అడ్డగోలుగా 27 శాతం వరకు టారిఫ్‌లను పెంచాయి. దీంతో వినియోగదారులపై తీవ్ర భారం పడింది. ఈ క్రమంలో చౌక ధరల్లో సేవలందిస్తోన్న బిఎస్ఎన్ఎల్‌కు లక్షలాది మంది వినియోగదారులు మారిపోయారు. అక్టోబర్ నెలలో బిఎస్ఎన్ఎల్ కొత్తగా 5 లక్షల మంది ఖాతాదారులను పొందింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కూడా 8.5 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. ఆగస్టులో ఏకంగా 25.3 లక్షల మంది, అంతక్రితం నెల జులైలోనూ 29.3 లక్షల మంది కొత్తగా వచ్చి చేరారు. నాలుగు మాసాల్లో బిఎస్ఎన్ఎల్ 68 లక్షల పైగా ఖాతాదారులను సంపాదించుకుంది. టెలికం దిగ్గజం రిలయన్స్ జియో అక్టోబర్‌తో ముగిసిన నాలుగు మాసాల్లో మొత్తంగా 1.65 కోట్ల ఖాతాదారులను పోగొట్టుకుంది. ఇదే సమయంలో ఇతర టెల్కోలు భారీగా వినియోగదారులను కోల్పోయాయి.

దొంగ నోట్ల ముఠా గుట్టురట్టు

- ఐదుగురు నిందితులు అరెస్ట్
- రూ.1.06 కోట్ల నకిలీ కరెన్సీ స్వాధీనం



దొంగనోట్ల ముఠా వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న ఎస్‌పి నరసింహకిశోర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
దొంగ నోట్లను చలామణి చేస్తున్న ముఠాను తూర్పుగోదావరి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.1,06,58,000 నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ వివరాలను ఎస్‌పి డి.నరసింహకిశోర్ శనివారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన పల్లి రాంబాబు వద్దకు ఈ నెల 1న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం బాలాంతరం గ్రామానికి చెందిన చిట్టూరి హరిబాబు తన వ్యాన్‌ను మరమ్మతు కోసం తీసుకొచ్చారు. దీంతో రాంబాబు మెకానిక్ అయిన తన స్నేహితుడు ఆకుల పవన్‌తో కలిసి వ్యాన్‌ను గ్యారేజీకి తీసుకెళ్లారు. రిపేరుకు రూ.10వేలు అవుతుందని చెప్పడంతో హరిబాబు అడ్వాన్సుగా నాలుగు నకిలీ రూ. 500 నోట్లను ఇచ్చారు.

వాహన సామగ్రి కొనుగోలు చేస్తుండగా అవి దొంగనోట్లుగా రాంబాబు గుర్తించారు. వెంటనే బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 7న కోనసీమ జిల్లాకు చెందిన చిట్టూరి హరిబాబు, కాకినాడ జిల్లా కాజులూరు మండలం కుయ్యేరుకు చెందిన శీలం కేదారేశ్వర పరిపూర్ణ శ్రీనివాస్, ఇదే మండలం దుగ్గుదూరుకు చెందిన చీకట్ల ఏడుకొండలు, తొండంగి మండలం బెండపూడికి చెందిన దోనేపూడి మధులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3.78 లక్షల విలువ చేసే 756 నకిలీ రూ.500 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిచ్చిన సమాచారం మేరకు ఈ నెల 14న గుంటూరులో కర్రి మణికుమార్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 39,700 నకిలీ రూ.500, 200, 100 రూపాయల నోట్లను, కంప్యూటర్, స్కానర్లు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ఐదుగురు నిందితుల నుంచి రూ.1.06,58,000 దొంగ నోట్లు, రూ.9,650 అసలు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.



నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు


యువతిపై దాడి చేసిన ఉన్మాది అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ (అన్నమయ్య జిల్లా)
యువతిపై కత్తి, యాసిడ్ దాడికి తెగబడిన ఉన్మాదిని గంటల వ్యవధిలో పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడికి కచ్చితంగా శిక్ష పడుతుందని ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలో నిందితుడు గణేష్‌ను మీడియా ఎదుట శనివారం హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. యువతిపై యాసిడ్ దాడి, ఆపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారని తెలిపారు. మదనపల్లె పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో నివాసముంటున్న శంకారపు గణేష్, గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీ పరిధిలోని ప్యారంపల్లికి చెందిన యువతి మదనపల్లిలోని ఓ ప్రయివేటు కళాశాలలో చదువుకున్నారని తెలిపారు. అప్పటి నుంచి ప్రేమ పేరుతో యువతిని గణేష్ వేధించేవాడని, ఆమె నిరాకరించడంతో కక్ష పెంచుకున్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో యాసిడ్ నోట్లో పోసే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించగా ముఖంపై చల్లాడన్నారు. తరువాత కత్తితో ఆమె మెడ, గొంతు, చేతులపై దాడి చేశారని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు సంఘటన జరగ్గా.. బెంగుళూరుకు పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని మధ్యాహ్నం 3 గంటల సమయంలో చాకచక్యంగా పట్టుకున్నామని తెలిపారు.

వెలువడినవి



24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా
2025 జనవరి 17-19 తేదీల్లో కొల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ ఆమోదించినది
రూ. 20/-



21 ఫిబ్రవరి 2025 రెడ్ బుక్స్ డే సందర్భంగా అధ్యయనానికి
రాజ్యం, విప్లవం
వి.ఐ.లెనిన్
రూ. 125/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

Central Institute of Petrochemicals Engineering & Technology
(Dept. of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
Survey No.377, Surampally Cross Roads, Gannavaram (M), Vijayawada-521212 - Andhra Pradesh. Email ID: vijayawada@cipet.gov.in
AICTE Approved | Excellent Placement Record

CIPET - Admission in Diploma Level Programmes for the academic year 2025-26
CIPET ADMISSION TEST-2025 | Apply Online: www.cipet.gov.in

Sl. No.	Name of Course	Course Duration	Entry Qualification
1	Diploma in Plastics Mould Technology (DPMT)	3 years	10th Std.
2	Diploma in Plastics Technology (DPT)	3 years	10th Std.
3	Post Graduate Diploma in Plastics Processing & Testing (PGD-PPT)	2 years	3 year Degree in Science

* Candidates appearing for the entry qualification examination are also eligible to apply for all the above courses.
No Age Bar | Separate Hostel Accommodation for Boys & Girls

CIPET ADMISSION TEST (CAT):

Date of opening for CAT Online application submission	:	07.02.2025
Date of closure for CAT application submission	:	29.05.2025
Date of CAT all over India	:	08.06.2025
Commencement of courses	:	14.07.2025

CIPET Centres: Agartala, Ahmedabad, Amritsar, Aurangabad, Baddi, Baleswar, Bhopal, Bhubaneswar, Chandrapur, Chennai, Dehradun, Guwahati, Gwalior, Hyderabad, Hajipur, Haldia, Imphal, Jaipur, Kochi, Lucknow, Madurai, Murthal, Mysore, Raipur, Ranchi, Vijayawada, Varanasi and Bhagalpur.
For More Details Please Contact: 94405 31978, 72290 04049, 9398050255
Director & Head: 99593 33414 www.cipet.gov.in Sd/Director & Head

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు : చోళాక్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల క్రింద

దిగువసంతకందారు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/నివారిస్తున్నారని దిగువసంతకందారు వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర.సం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్ / ఆస్తి వివరాలు
1.	రుణ ఖాతా నెం. HL04KDP000058608 1) శ్రీ/శ్రీమతి. ఖాదర్‌బాషా షేక్, 2. శ్రీ/శ్రీమతి. షేక్ అల్లా బక్ష్ ఇరువురి నివాసం : డో.నం.11/108-2, కుమార్‌కుంట, బై టూ టౌన్ పిఎస్ వద్ద, కడప-516 001సి ; ఇక్కడ కూడా : ఎన్వై.నం.51/ డో.నం.11/108-2 మూల్యాంకనం నం.1013014144, కుమ్మరి కుంట వీధి, అమీర్ పీర్ రోడ్డు, కడప, జియారా హోటల్ వద్ద, కడప-516 001, ఎ.పి.	₹ 25,00,000/-	12.02.2025 రూ. 26,33,929/- (ఇరవై ఆరు లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) 11.02.2025 నాటికి	ఎన్.వై.నం.51/డో.నం.11/108-2, కుమ్మరికుంట వీధి, అమీన్‌పీర్ రోడ్డు (ఉత్తరం వైపు), వైఎస్ఆర్ కడప-516 001, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు : తూర్పు : కుంట, పడమర : రహమత్‌బీ ఇల్లు, ఉత్తరం : రాస్తా, దక్షిణం : చాన్‌బాష ఆస్తి.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతోపాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు చెల్లించాలని దీని ద్వారా సూచించారు. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సురక్షిత రుణదా అని మరియు రుణగ్రహీత (లు) పొందే రుణ సదుపాయం స్థిరాస్తి/ ఆస్తులు తనఖాగా ఉంచిన సురక్షి ఆస్తి (లు)కి వ్యతిరేకంగా సురక్షి రుణం అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్దిష్ట గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సురక్షితమైన ఆస్తులు (లు) స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి సురక్షి రుణదాకు అర్హత ఉంటుంది. విక్రయం ద్వారా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. సురక్షిత రుణదాతకు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) అటాచ్ మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం ఉంది. సురక్షిత ఆస్తుల (ల) విక్రయం ద్వా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది.
అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సురక్షిత ఆస్తి (ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం : వైఎస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్
తేది : 12.02.2025
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

VSF PROJECTS LIMITED
CIN : L05005AP1992PLC014326
Regd Off: Anakalapatur Village, Chillakur Mandal, Tirupati District, AP - 524412

Extract of Unaudited Financial Results for the Quarter and Nine Months ended 31st December, 2024

(₹ in lakhs)

S. No.	Particulars	Quarter Ended 31.12.2024 Un-Audited	Quarter Ended 30.09.2024 Un-Audited	Quarter Ended 31.12.2023 Un-Audited	Nine months Ended 31.12.2024 Un-Audited	Nine months Ended 31.12.2023 Un-Audited	Year Ended 31.03.2024 Audited
1.	Total Income from Operations	21.36	0.26	0.00	21.61	0.00	25.56
2.	Profit before exceptional items and tax	16.44	-33.36	-7.00	-32.65	-48.40	-15.37
3.	Profit for the period before tax (after exceptional items)	16.44	-33.36	-7.00	-32.65	-48.40	3534.63
4.	Net Profit for the period after tax	17.43	-34.64	-6.44	-31.98	-49.15	3534.52
5.	Total Comprehensive Income for the period (Comprising Profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)	17.43	-34.64	-6.44	-31.98	-49.15	3534.52
6.	Equity Share Capital	1635.08	1150.93	657.67	1635.08	657.67	657.67
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of previous year ended 31st March						-308.00
8.	Earnings Per Share (of ₹10/- each) (for continuing and discontinued operations) -						
	1. Basic:	0.15	-0.37	-0.10	-0.28	-0.75	-0.59
	2. Diluted:	0.15	-0.37	-0.10	-0.28	-0.75	-0.59

The above Financial results as recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 14th Feb 2025

Note : The above is an extract of the detailed format of Quarterly Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on www.bseindia.com.

By and on behalf of the Board
for VSF Projects Limited
Sd/-
BOBBA NARAYANA MURTHY
MANAGING DIRECTOR
(DIN: 00073068)

Place: Hyderabad
Date: 14-02-2025